


## కిష్టాపురంలో ఎన్ఎస్ఎస్ వేసవికాలం శిబిరం

**అలంపూర్ ,మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరంలో పచ్చ దనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్- 1 ప్రోగ్రాం అధికారి రాఘవేంద్ర అన్నారు. అయిజ మండలంలోని కిష్టాపురంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరంలో భాగంగా శాంతినగర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు డ్రైనేజ్ కాలువలు తీసి, బీచింగ్ పౌడర్ చల్లి రోడ్లును శుభ్ర పరిచారు. అనంతరం గ్రామంలోని రోడ్లపై పారుతున్న మురుగు కాల్వల్లో మట్టివేసి శుభ్రపర్చారు. కార్యక్రమంలో కుమ్మరి నరేష్, పంచాయతీ సెక్రెటరీ తులసి, కె. రాముడు, ఎన్ఎస్ఎస్వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

**సీ ఐ టి యు డిమాండ్**



**గద్వాల ,మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు డిసెంబర్ జనవరి నెలలకు సంబంధించిన 2 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి వేతనాలు విడుదల ఐనప్పటికీ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రతిసారి ఆలస్యంగా కార్మికులకు వేతనాలు అందజేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ కొన్ని మండలాల ఎంఈవోలు వర్క్ డన్ పంపలేదని, దీనివల్ల వేతనాల విడుదలకు మరింత ఆలస్యమవుతుందని అన్నారు. పాఠశాలలకు నిధులు విడుదల చేసినా, అక్కడ మహిళా సంఘాల వల్ల కూడా ఆలస్యం అవుతుందని తెలిపారు. ఇప్పటికే అదనపు పనిభారాలతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు ఇచ్చే అతి తక్కువ వేతనాలను సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచడం సరైనది కాదన్నారు. తక్షణమే మండలాల ఎంఈఓ లను వర్క్ డౌన్ అందజేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, వేతనాలు నెల నెల సక్రమంగా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం పట్టణ అధ్యక్షులు రఘు, కార్మికులు సంతోషమ్మ, మల్లమ్మ, శాంతమ్మ, జయమ్మ, మురళి, బాలరాజు, శ్రీనివాస్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ్ రాజమౌళి కి సంతాపం

*గ్రామ పాలనలో విశిష్ట సేవలు అందించిన కుసుమ్ రాజమౌళి ఘన నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి*



**గీసుగొండ, మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**
గ్రామ పాలనలో విశిష్ట సేవలు అందించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కుసుమ్ రాజమౌళి కి జిల్లా యంత్రాంగం తరపున సోమవారం రోజున ఘన నివాళులు అర్పించారు. జిల్లా పరిపాలన తరపున అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధి, సుస్థిర గ్రామ పాలనలో కుసుమ్ రాజమౌళి చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం పరిశుభ్రత, ప్రజా భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా యంత్రాంగం అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులతో వైద్య పరీక్షలు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**
మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులతో ఈనెల 11వ తేదీన వైద్య పరీక్షలు నిర్వహించే శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్స్ సుస్మిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మార్చి 11వతేది బుధవారం రోజున స్పెషలిస్ట్ వైద్యులైన గైనా కలోజిస్ట్, (స్త్రీ లవైద్య నిపుణులు) ఆర్థోపెడిక్ (ఎముకల వైద్య నిపుణులు ) అప్తాల్మజిస్ట్ (నేత్ర వైద్య నిపుణులు), పిడియాట్రిక్స్ (పిల్లల వైద్య నిపుణులు) డెంటల్ (దంత వైద్య నిపుణులు ) జనరల్ ఫిజిషియన్ డాక్టర్స్ లచే ప్రత్యేక వైద్య పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మండలంలోని అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య చికిత్స చేయించుకోవాలని కోరారు.

# జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి ను కచ్చితంగా పూర్తి చేస్తాం

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**గద్వాల మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
గద్వాల జిల్లా కేంద్రం నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరికి ఆత్మకూర్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, పెద్ద ఎత్తున వచ్చి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నిన్న జరిగిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి పాలమూరు జిల్లా నీటిపారుదల సమీక్ష సమావేశంలో ప్రతిపక్ష నాయకురాలు జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను ఆపివేయాలని చెప్పిన మాట విన్న వెంటనే మాకు చాలా బాధాకరమైనది. ఆత్మకూరు మండల అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తూ దుష్టశక్తులు బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపివేయ దిశగా ఆలోచన చేస్తున్న సంఘటన మా దృష్టికి రావడం వెంటనే మా మంత్రివర్యులుకి, గద్వాల ఎమ్మెల్యేని కలిసి బ్రిడ్జి నిర్మాణం పనులను ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మాణ పనులను కొనసాగించాలని కోరారు. ఆత్మకూరు మండల ప్రజా ప్రతినిధి మాట్లాడుతూ గత సంవత్సరం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు జూరాల ప్రాజెక్టు సందర్శన వచ్చిన సందర్భంలో గద్వాల ఆత్మకూర్ హై లెవెల్ బిడ్జి నిర్మాణానికి 120 కోట్లు నిధులను కేటాయించి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిలాఫలకాన్ని ప్రారంభించి నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ తరుణంలో నిన్న ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం నందు ప్రతిపక్ష నాయకులు బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకుంటున్న వార్త విన్న వెంటనే మాకు చాలా బాధాకరమైనది. ఎటువంటి పరిస్థితుల్లో ఈ నిర్మాణం పనులను కొనసాగించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆత్మకూర్ నుండి గద్వాల రావడానికి దాదాపుగా 33 కిలోమీటర్లు ఉంటుంది. కానీ ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం చేస్తే 8 కిలోమీటర్ల లోపే గద్వాలకు చేరుకోవడం జరుగుతుంది. ఇక్కడ నుండి కర్నూలు గానీ మంత్రాలయం వెళ్లడానికి సులభంగా ఉంటుంది. అదేవిధంగా రెండు నియోజకవర్గాలలో రవాణా సౌకర్యం జరగడం వల్ల అభివృద్ధి కూడా సాధ్యమవుతుంది. గద్వాల నుండి హైదరాబాద్ కు వెళ్లడానికి కూడా సులభంగా రోడ్డు మార్గం సౌకర్యం హై లెవెల్ బిడ్జి నిర్మాణం వైపుగా వెళ్లడం వల్ల సమయము వృధా కాకుండా ఎంతో తొందరగా హైదరాబాద్ వెళ్లడం జరుగుతుంది. కావున ఆత్మకూరు మండలం అభివృద్ధి చెందాలంటే ఈ బ్రిడ్జి నిర్మాణం పలనులను ఎలాంటి ఇబ్బంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వాకిటి శ్రీహరి గద్వాల ఎమ్మెల్యే గారు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేయాలని మా ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ నిన్న హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టుల విషయాలపై సమీక్షా సమావేశం నందు జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనిలో కొనసాగుతున్న సందర్భంలో కొంతమంది దుష్టశక్తులు దానిని ఆపాలని మీడియా ద్వారా మాట్లాడడం జరిగింది . వాళ్లు అభివృద్ధిని చూసి ఓర్వలేక బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపాలని మాట్లాడడం సరైన పద్ధతి కాదు వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఎంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా సీఎం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు జిల్లా మంత్రివర్యులు సహకారంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధికమిస్తూ బ్రిడ్జి నిర్మాణం పనులను పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు అబద్ధపు మాయమాటలను నమ్మి మోసపోకండి ఎన్ని ఇబ్బందులు ఆ కంటాలు ఎంతమంది ఎన్ని కుట్రలు చేసిన జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బిర్జు నిర్మాణం పూర్తి కావడం మాత్రం కచ్చితంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ చందశేఖర్, ఆత్మకుర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కురుమన్న, పరశురాముడు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ శిక్షణ శిబిరం

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.**






**వరంగల్ స్టావర్ వ,మార్చి 09 (వుదయం ప్రతినిధి):**
నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో టాస్క్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆప్టిట్యూడ్ టెస్ట్ అండ్ రీజనింగ్ స్కిల్స్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ ఎం ఎం కె రహీముద్దీన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందాలంటే ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలిపారు. ఎలాంటి పోటీ పరీక్షల కైనా ఈ శిక్షణ అవసరమని ఉన్నత చదువుల కోసం కూడా ఈ శిక్షణ దోహదపడుతుందని, ఈ కార్యక్రమం విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని పెంచి పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టాస్క్ జిల్లా బాధ్యులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు.టాస్క్ కళాశాల కోఆర్డినేటర్ ఎం.ఎం.కె. రహీముద్దీన్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ అంశాల్లో అవగాహన పెంపొందించుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ అనుమతితో ఇలాంటి కార్యక్రమాలు మరికొన్ని నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పునాదులు వేస్తామని పేర్కొన్నారు. శిక్షకుడు రాజేష్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్‌కు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను వివరించి, పోటీ పరీక్షల్లో ఎలా సమాధానాలు వేగంగా సరైన విధంగా ఇవ్వాలో ప్రాయోగికంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ సోమయ్య, ఎన్ ఎస్ ఎస్ జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం రాంబాబు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

**సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**ధర్మసాగర్ మార్చి 09 ( వుదయం ప్రతినిధి )**
ధర్మసాగర్ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం హన్మకొండ జిల్లా పరిధిలోని ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన 12మంది లబ్ధిదారులకు 50శాతం సబ్సిడీపై రోటవెటర్స్, బేయిలర్స్, స్ప్రేయర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా ఉండడం లేదని, వ్యవసాయ పెట్టుబడి భారం అవుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ పనులకు యంత్రికరణ చేసేందుకు ప్రోత్సహం అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ యంత్రికరణకు 50శాతం సబ్సిడీతో పనిముట్లను ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ యంత్రికరణ పద్ధతులను రైతులు పాటించాలని తెలిపారు వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందని అన్నారు రుణమాఫీ, సన్నాలకు బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తూ, రైతులకు అండగా నిలుస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఏడిఏవో, ఏవోలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి...

**మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా**

**మెట్‌పల్లి మార్చి 09 (వుదయం విలేఖరి)**



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా కోరారు ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహనికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని ఈ క్రమంలో ఇలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్రాన్ని ప్రగతి పతంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నిందితులను ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 5కె రన్

**అలంపూర్ మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజా పట్టణంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ సైదులు కలిసి 5కె రన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యకరమైన సమాజం కోసం మేము ప్రాధాన్యత ఇస్తున్నాము. విద్యార్థులు, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ ఈ 5కె రన్ కేవలం పరుగు మాత్రమే కాదు, ఇది ప్రజలలో ఆరోగ్య చైతన్యాన్ని నింపే ప్రయత్నం. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలి. పట్టణ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా అందరూ దృష్టి సారించాలి. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కరాటే మాస్టర్లు, కరాటే విద్యార్థులు,

## మాజీసర్పంచ్ కూసం రాజమౌళి మృతికి నివాళులు

**– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ టౌన్, మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**



వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం తీసుకొచ్చి, గంగదేవిపల్లి గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయడంలో రాజమౌళి కీలక పాత్ర పోషించారని ఎంపీ పేర్కొన్నారు.
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, విద్య, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు వంటి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు గంగదేవిపల్లిని సందర్శించి గ్రామాభివృద్ధి నమూనాను అధ్యయనం చేసే స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూసం రాజమౌళిదేనని ఎంపీ తెలిపారు.
రాజమౌళి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి మరణంతో శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులకు ఎంపీ డా. కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ను సన్మానం



**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రాదేశిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ వరంగల్ జిల్లా మాజీ మేయర్ ను తెలంగాణ కాంగ్రెస్ ప్రాదేశిక కమిటీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కరుణ కంటి పార్వతమ్మ, వర్ధన్నపేట మహిళ మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ కలిసి బొకే ఇస్తూ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తలను గుర్తించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ కు ఇవ్వడం ఎంతో గర్వ కారణం ఉందనినేదిమనంగుర్తించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీత జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాలపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన సర్పంచ్ మోతే నీలారాణి సాంబయ్య



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 09(వుదయం జిల్లా ప్రతినిధి):**
మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మోతే నీలారాణి సాంబయ్య సోమవారం హైదరాబాద్‌లోని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ స్వగృహంలో సర్పంచ్ దంపతులు అయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించినందుకు మందకృష్ణ మాదిగ నీలారాణి సాంబయ్య దంపతులకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు మీరు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తూ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆక్రమణల నివారణకు

## చెరువులు కుంటలు అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలి



## దుర్గా సన్నిధిలో దర్గా ఏమిటి..? శృంగేరి జగద్గురువులు

**అలంపూర్ ,మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
ఐదవ శక్తిపీఠం అయినా శ్రీ శ్రీ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను శ్రీ శృంగేరి జగద్గురువులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభముతో స్వాగతం పలికి స్వామివారి ఆశీస్సులు అమ్మవారి ఆశీస్సులు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జగద్గురువులు దేవాలయాలను సందర్శిస్తూ ఆలయ ప్రాంగణంలో ఉన్న దర్గాను పరిశీలించారు.
ఏమిటిది దుర్గామాత సన్నిధిలో దర్గా ఎలా వెలసినది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి దీప్తి తెలియజేశారు.

## ఎమ్మారై యంత్రం ఏర్పాటు ద్వారా రోగులకు మెరుగైన నిర్ధారణ సేవలు అందుతాయి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**
ఎమ్మారై యంత్రం ఏర్పాటు ద్వారా రోగులకు మెరుగైన నిర్ధారణ సేవలు అందుతాయి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు జిల్లాలోని ప్రభుత్వ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఎమ్మారై యంత్రం కోసం అవసరమైన గదులు మరియు మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేయనున్న గదుల విస్తీర్ణం, భద్రతా ప్రమాణాలు, విద్యుత్ సరఫరా, ప్రత్యేక రక్షణ గోడలు తదితర అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మారై యంత్రం ఏర్పాటు ద్వారా రోగులకు మెరుగైన నిర్ధారణ సేవలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. అలాగే పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ఎమ్మారై సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి

రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి.

**కరీంనగర్, మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**



పేద రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి రెడ్డి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.
నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్ లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు

### ♦ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**
చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి దత్తత తీసుకున్న వార్డులల్లో సీఎస్ఆర్, డిఎం ఎఫ్టి నిధులతో విద్యుత్తు, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి దత్తత కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని, సింగరేణి, మున్సిపాల్టీ మాది కాదంటే మాది కాదని పట్టించుకోకుండా వదిలేస్తున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్యం, మంచినీటి సరఫరా అభివృద్ధి బాధ్యత సింగరేణి తీసుకోవాలని తెలిపారు. ఫారెస్ట్, సింగరేణి, రెవెన్యూ భూ సమస్య పరిష్కారానికి సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాల్టీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కొన్ని వార్డులలో మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ లీకేజీ, మరమ్మత్తులు చేయడం లేదని




మరమ్మతులు నిర్వహించాలని తెలిపారు. చేతి పంపులు మరమ్మతులు నిర్వహించి మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్ద చెరువు బండ్ ను అభివృద్ధి చేయాలన్నారు. తుమ్మల చెరువును కోటి రూపాయలతో ఇప్పటికే అభివృద్ధి చేశామని, ఇంకా ఉన్న చెరువులను సింగరేణి అభివృద్ధి చేయాలని తెలిపారు. 19, 30 వార్డుల మధ్య ఉన్న పాత వాటర్ ట్యాంకును తొలగించాలని తెలిపారు. గత10 సంవత్సరాలు నుండి సింగరేణి వార్డులలో అభివృద్ధి నిర్వీర్యం అయిందని, గెలిచినా ఓడినా అభివృద్ధి జరగాలని అన్నారు. దేవాలయాలు రహదారుల అభివృద్ధికి సింగరేణి ఆటంకం కలిగించొద్దని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో హెచ్ పివి వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుందని వసతి గృహాలు సంక్షేమ అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగహన కల్పించి వాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. కోతుల సమస్య నివారణకు సింగరేణి, మున్సిపల్ సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన కోతులు పట్టించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సింగరేణి ఉపరితల గని బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయని రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఇచ్చిన రుణాలపై నివేదిక ఇవ్వాలని, అనర్హులకు ఇస్తే రికవరీ చేస్తామని తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని ఇందుకోసం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ముందు అజెండా సభ్యులకు ముందుగానే ఇవ్వాలని, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు,



కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- ●వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్
- ●బీజేపీతోనే నగరాభివృద్ధి
- ●వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని
- ●అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి నిధులు కేటాయించడం అభినందనీయం.
- ●బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

**వరంగల్ జిల్లా వమార్చి 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**




వరంగల్ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకంను బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని, కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం కింద 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని అదే అధికారంలో ఉంటే ఇంకేన్ని నిధులు వస్తాయో మీరే ఆలోచించండి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట కొత్త ఎంఈఓగా మానుపాటి పాపమ్మ

**చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిణి మానుపాటి పాపమ్మ నియామకం**

**చెన్నారావు పేట,మార్చి 09 (వుదయం ప్రతినిధి):**



ఈరోజు చెన్నారావుపేట మండలం లోని ఎం.ఆర్.సి. కార్యాలయం లో మండల విద్యాశాఖ అధికారిణి గా మానుపాటి పాపమ్మ పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ మండలం లోని అన్ని పాఠశాల ల అభివృద్ధి కి మరియు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తానని తెలియజేయడం జరిగింది. రాబోయే అకడమిక్ ఇయర్ జూన్ నెలలో విద్యార్థులను పాఠశాలలో అధిక సంఖ్యలో పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఎం.ఈ ఓ. రత్నమాల మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈదునూరి రవీందర్ రెడ్డి,అంగోతు భద్రయ్య, పూజారి సురేందర్ గౌడ్,పత్తి నర్సింహారెడ్డి, పిన్నింటి బాలాజీరావు , టి.వి.సత్యనారాయణ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు,వేంకటేశ్వర రావు ,తేజవత్ జయ మరియు ఉపాధ్యాయులు పోలే పల్లి రవి,వేముల కిషోర్ ఉమాశంకర్, బానోతు వెంకన్న, పరు పాటి సుధాకర్ రెడ్డి,జయప్రకాష్, ఉమాదేవి ,జ్యోతి ఇందిర, రమణయ్య,ఈర్య, అశోక్ నాగుల శ్రీనివాస్,రవి,రామకృష్ణ,కుమారస్వామి మంచాల రమేష్, ఇల్ల సూరయ్య,పూదోట అనిల్,ఆంజనేయులు, శశి ధర్, సంతోష్ కుమార్ మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్ స్వప్న,యాదగిరి మరియు సీఆర్పీ లు సంపత్ బాలు, శిల్ప స్వామి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత కల్పించాలి

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు అసోసియేషన్ వినతి**

**ధర్మపురి, మార్చి 09 (వుదయం ప్రతినిధి):**
జిల్లాలోని మున్సిపాలిటీల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులను కో–ఆప్షన్ సభ్యులుగా నియమించాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కోరారు. సోమవారం ధర్మపురిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ?జగిత్యాల, మెట్‌పల్లి,కోరు ట్ల,ధర్మపురి,రాయికల్ మున్సిపా లిటీల్లో సీనియర్ సిటిజన్లకు కో–ఆప్షన్ సభ్యత్వం కల్పించాలి. ?జగి త్యాల జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాం పులో జిల్లా కార్యాలయం,కౌన్సిలింగ్ కేంద్రం భవన నిర్మాణానికి 5 గుంటల స్థలం, నిధులు కేటాయించాలి. ?నిలిచి పోయిన సీనియర్ సిటి జన్స్ గుర్తింపు కార్డుల జారీని



పునరుద్ధరించాలి. ?ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో 1.50 కోట్ల రూపాయలతో వృద్ధాశ్రమం, డే–కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నందుకు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఈ సమస్యలపై సానుకూలంగా స్పందిం చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం. విజయ్,ఎం.డి.యాకూబ్, కార్యదర్శి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, మార్చి 09 (వుదయం ప్రతినిధి)**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో సామాజిక, ఆర్థిక సర్వే షురూ..

- క్షేత్రస్థాయిలో పర్యటించిన సీపీఓ సత్యం
- వివరాల సేకరణలో నిక్కచ్చిగా ఉండాలని సూచన



**ధర్మపురి, మార్చి 09 (వుదయం ప్రతినిధి ):**
ధర్మపురి పట్టణంలో సామాజిక, ఆర్థిక సర్వే కార్యక్రమం సోమవారం ప్రారంభ మైంది. దీనిలో భాగంగా ఇప్పటివరకు నమోదు కాని వ్యాపార సంస్థలపై వార్షిక సర్వేను అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) సత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే తీరును పర్యవేక్షిం చారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల నుంచి సామాజిక మరియు ఆర్థిక వివరాలను అత్యంత జాగ్రత్తగా, సక్రమంగా సేకరించాలని సూచించారు. సర్వే సమర్థవంతంగా నిర్వహించిన ప్పుడే భవిష్యత్ ప్రణాళికలకు సరైన గణాంకాలు అందుతాయని పేర్కొ న్నారు. సిబ్బందికి పలు సాంకేతిక సూచనలు అందజేశారు. ?ఈ సర్వే కార్యక్రమంలో మండల ప్రణాళిక, గణాంక అధికారులు,జిల్లా ఉప గణాంక అధికారులు, ఎస్.ఓ వేణుగోపాల్, ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## -సర్పంచ్ కట్టలక్ష్మి - వెంకట్ రెడ్డి



**తుంగతుర్తి నియోజకవర్గం, మార్చి 09 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడ్లూరు గ్రామ సర్పంచ్ కట్టా లక్ష్మీ-వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోడ యాకోబ్, బోడ సల్మాన్ కుటుంబ సభ్యుల సహకారంతో పరీక్షా సామగ్రిని సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటా చారి, మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ అంజయ్య, బోడ శేఖర్, బోడ రవీందర్, బోడ సాగర్, బోడ మణి కుమార్, బోడ మనిదర్ పాల్గొన్నారు.

# 11వ వార్డు సమస్యలపై సింగరేణి జిఎంను కలిసిన కౌన్సిలర్ మీర్జా



**సత్తుపల్లి మార్చి 9 (వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని 11 వ వార్డు లోని శిధిలావస్థలో ఉన్న రామాలయంను అభివృద్ధి చేయాలని, అదేవిధంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను కోరారు. ఈ సందర్భంగా జిఎం సానుకూలంగా స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. దీంతో సోమవారం సింగరేణి ఏ ఈ బస్ షెల్టర్ కు ముగ్గు పోసి పనులు ప్రారంభించినట్లు 11వ వార్డు కౌన్సిలర్ మీర్జా జాన్ మహ్మద్ మహేంద్ర భాష తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ శ్రీనివాసరావు పెద్దబ్బాయి గంగాధర్ సత్యనారాయణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మైహోమ్ లో మొదలైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## పాల్గొన్న మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరరావు శ్రీ కుమారి దంపతులు



**మేళ్లచెరువు/ హుజూర్నగర్ మార్చి 9 (వుదయం ప్రతినిధి):**

స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ, మేళ్లచెరువులో ఉన్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 28వ మహోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పూజా కార్యక్రమంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, నవకలశ స్నపనం, అంకురారోపణము, ధ్వజాధివాసము, మంగళాశాననము జరిగాయి. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యన్ శ్రీనివాసరావు అనురాధ దంపతులు, ఉద్యోగులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. మార్చి 15 (ఆదివారం) వరకు బ్రహ్మోత్సవ పూజ కార్యక్రమాలు జరుగుతాయని, మార్చి 12 (గురువారం)నాడు ఉదయం 11 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుందని సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

# ఆరోగ్యలక్ష్మిపై అవగాహన సదస్సు.



**మధిర మార్చి 09 (వుదయం ప్రతినిధి):**

మధిర మున్సిపాలిటీ 11వ వార్డ్ నందు 5,6 అంగనవాడి సెంట్రల్ నందు ఐసిడిఎస్ సమక్షంలో 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి సమక్షంలో గర్భిణీ బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు తల్లులకు ఐసిడిఎస్ సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం తినవలసిందిగా చెప్పడం జరిగింది అదేవిధంగా 3,6 సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపవలసిందిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఒగ్గు రాణి,వెంకట కుమారి, అంగన్వాడి వర్కర్ భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు

# రాయపట్నం గ్రామాన్ని మోడల్ విలేజిగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

## : గ్రామ సర్పంచ్ కంచం గోపి.



**మధిర ,మార్చి 09 (వుదయం ప్రతినిధి)**

,మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొన్న పారిశుధ్య త్రాగునీరు,డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి గ్రామ సర్పంచ్ కంచం గోపి పంచాయతీ సిబ్బందితో సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. తను సర్పంచిగా గెలిచిన తర్వాత అనేక పారిశుధ్య కార్యక్రమాలను , త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. భవిష్యత్తులో రాయపట్నం గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరేష్ గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి

## మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు

**దమ్మపేట మార్చి 9 (వుదయం ప్రతినిధి ):**



ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పేరు లాగుతూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉంది. కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవు. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావు,పై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు అన్నారునిజం ఒక్కటే. వెలుగుమట్ల భూదాన్ భూమి 31.07 ఎకరాలే. అది రికార్డుల్లో స్పష్టంగా ఉంది. అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం.

## బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత.



**మధిర,మార్చి 9,వుదయం ప్రతినిధి:**

బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని హెచ్‌పివి టీకా క్యాన్సర్ వ్యాధికి ఒక వరం అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్)టీకా కార్యక్రమాన్ని సోమవారం మధిర వంద పడకల ఆసుపత్రిలో చైర్మన్ సామినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని,విషయంలో ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది అని హెచ్‌పివి టీకాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనధని కుమార్,కౌన్సిలర్లు,హాస్పటల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 - 27 కు ఆర్థిక సంవత్సరంనకు సంబంధించిన తైబజార్ వేలం

**కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి)** కోరుట్ల పట్టణ ప్రజలకు 2026-2027 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి తైబజార్ వేలం తేదీ 18 326 ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో బహిరంగ వేళము నిర్వహించబడును ఇట్టి వేలంలో పాల్గొనదలచిన వారు కమిషనర్ కోరుట్ల మున్సిపాలిటీ పేరుపై ధరావత్తు 50 వేల రూపాయలు సాల్వెంట్స్ సర్టిఫికెట్ రెండు లక్షల రూపాయలు లేదా 20వేల రూపాయల డిడి రూపంలో చెల్లించి అట్టి డిడిని తేదీ 17 3 2025 సాయంత్రం 5 గంటల లోపు మున్సిపల్ కార్యాలయం నందు సమర్పించగలరని కమిషనర్ రవీందర్ తెలిపారు

# ఉపాధి హామీ కూలీల పెండింగ్లో ఉన్న కూలి డబ్బులను వెంటనే విడుదల చేయాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్

**దమ్మపేట మార్చి 9 (వుదయం ప్రతినిధి ):**



ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న రెండు నెలల కూలి డబ్బులు వెంటనే విడుదల చేయాలని పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరును కొనసాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సోమవారం మందలపల్లి ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగాపిట్టల అర్జున్ మాట్లాడుతూ ఉపాధి పథకాన్ని తీసుకురావడంలో వామపక్షాలు కృషి ఎంతో ఉందని అన్నారు. గ్రామాల్లో పని గ్యారంటీ ఇవ్వబడుతున్న ఉపాధి హామీ పథకాన్ని నేరుగార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించకుండా నీరుగార్చిందని అన్నారు. ఉపాధి హామీ పని దినాలు వ్యవసాయ తరుణంలో 60 రోజులకు తగ్గించిందని పేర్కొన్నారు. వి పి జి రాంజీ పేరుతో ఉపాధి కూలీలను మభ్యపెడుతుందని విపిజి రాంజీ పేరును వెనక్కి తీసుకోవాలని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ ఉపాధి పథకం పని దినాలు 200 రోజులకు పెంచాలని రోజుకూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు ఝాన్సీ నాగమణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




**చండూరు ,మార్చి 09 (వుదయం విలేఖరి)**

చండూరు: తమను క్రమబద్ధీకరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం భోజన విరామ సమయంలో చండూరు మండల వనరుల కేంద్రం (వీ=జ) వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొదటిరోజు మండల స్థాయిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 16న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం, ఈ నెల 20న 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేలు వేతనాలు అమలు చేయడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను కూడా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఐఎస్ కే. రవికుమార్, కంప్యూటర్ ఆపరేటర్ చారి, సీఆర్‌పీలు సైదులు, స్వామి, మహేష్ మరియు మెసెంజర్ సాయిలు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత,మన అందరి బాధ్యత

## సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు.



**మధిర ,మార్చి 09 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పీహెచ్ సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు పాల్గొని తన పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ద్వారా ఈ కార్యక్రమంను చేపట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మనం అందరూ పరిసరాల పారిశుద్యంలో భాగస్వామ్యం కలిగి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య,ఎఎన్ఎమ్ రాజేశ్వరి, వార్డు మెంబెర్ లు ఆశ కార్యకర్తలు అంగన్వాడీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా చండూరులో ఉత్సాహంగా 5కే రన్




**చండూరు, మార్చి 09 (వుదయం విలేఖరి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చండూరు పట్టణంలో సోమవారం 5కే రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమైన ఈ 5కే రన్‌లో యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ మల్లేశం , ఎమ్మార్వో రమాకాంత్ శర్మ , మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు , బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ శ్రీను ,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న , మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కల్లెట్ల మారయ్య ,సామ యాదవ్ రెడ్డి, పందుల సత్యం గౌడ్ , నల్ల సత్యనారాయణ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో దశదినకర్మలో పాల్గొన్న టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా



వేంసూరు మార్చ్ 9 (వుదయం ప్రతినిధి ) మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకులు రమణ వెంకటేశ్వరావు దశదిన కర్మలో టీజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు పాల్గొని, చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ సర్పంచ్ వంట్ల రమేష్ మాజీ ఎంపీటీసీ నున్న రాంబాబు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ హసన్ పర్తి వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలన



**హసన్‌పర్తి, మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**

వరంగల్ కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువుకట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్ కరీం నగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్‌స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడికక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణతో ప్రమాదాలు తగ్గుతాయి, ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతరామచంద్ర లక్ష్మణ ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ట



- కార్యక్రమంలో పాల్గొన్న
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చేర్మెన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- గర్భగుడి పూజ సామాగ్రి విరాళం రాగుల సుకీర్తి ప్రజ్వల రఘు



**వుదయం,దుబ్బాక (మార్చి 08):**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో శ్రీ సీత రామచంద్ర సహిత,లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సీత రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కృష్ణ హంస, గ్రామ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,చెంద్రశేఖర్ శర్మలచే హోమం,యజ్ఞలు మొదటి రోజు గణపతి పూజ యాగశాల నిర్మాణం, జాలాది వాసం, రెండొవ రోజున ధన్య నివాసం యజ్ఞం,ప్రతిష్ట విగ్రహాల్తో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.చివరి మూడోరోజు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శ్రీ సీతరామచంద్ర లక్ష్మణ,ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం మహిళా మణులతో కుంకుమ అర్చనలు,శ్రీరామ నామ స్మరణాలతో ఘనంగా రామయ్య యంత్ర,విగ్రహ ప్రతిష్ట, ఆలయ గోపురం శిఖరం ప్రతిష్టపానం నిర్వహించారు.గర్భగుడి పూజ సామాగ్రి విరాళం రాగుల సుకీర్తి ప్రజ్వల రఘు అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.రామయ్య ప్రతిష్ట కార్యక్రమంకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చేర్మెన్ బక్కి వెంకటయ్య లు ముఖ్యఅతిథిలుగా హాజరై దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రామక్కపేటలో రాముడి ప్రతిష్ట చేసుకోవడం ఎన్నో సంవత్సరాల కళ నెరవేరిందని అదృష్టంగా భావిస్తున్నామని రామక్కపేట ప్రజలు క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఆలయ కమిటీ చేర్మెన్ సుంకోజ్ మనోజ్ చారి,వైస్ చెర్మెన్ పెంబర్తి భాస్కర్,సభ్యులు గొడుగు వెంకటేశ్వర్లు సల్వేరి రవీందర్, సర్పంచ్ కొండ విటోభలు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రిందట గ్రామ సర్పంచ్ గా కొట్టె రాధ మాలహరి మూడు నెలల కాలం ఉన్నా సమయంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సమర్థ స్వామి మహారాజ్ రామక్కపేటలో ప్రసంగ సభలో చెప్పిన విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని ఉగాది పంచాంగం రోజు హనుమాన్ గుడి వద్ద అన్ని కులాల పెద్దల సమక్షంలో రామాలయం నిర్మించుకోవాలని కమిటీగా ఏర్పటూ చేసుకొని తొలి స్థల దాతగా బెండ శ్రీశైలం ముందుకు రావడంతో రామ మందిరానికి భూమి పూజ కార్యక్రమం చేసుకున్నామని గుర్తు చేసుకున్నారు.పంచలోహ విగ్రహ దాతలుగా శ్రీరామ్ వరలక్ష్మి యాదగిరి,ప్రతిష్ట విగ్రహ దాతలుగా తాళ్ల సీతరాములు కుమారుడు నవీన్ ఇచ్చారు. గర్భ గుడి పూజ సామాగ్రిని రాగుల సుకీర్తి ప్రజ్వల రఘు ఇవ్వడం జరిగింది.ఈ ఆలయ నిర్మాణానికి గ్రామంలోని అన్ని కుల సంఘాలు, గ్రామ పెద్దలు,ప్రభుత్వ ఉద్యోగస్తులు యువజన సంఘాలు యువకులు,రామయ్య భక్త బృందం,ఇతర గ్రామస్తులు విరాళాలు ఇవ్వడం జరిగిందని ఇంకా పూర్తిగా నిర్మాణం కావాలంటే ఇంకా దాతలు ముందుకు వచ్చి సహకరించాలి కోరారు.ప్రతి ఒక్క దాతకు పేరు పేరున ఆలయ కమిటీ నుండి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ రామయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వచ్చిన రామభక్తులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు నేతలు,కూడవెల్లి ప్రధాన అర్చకులు సాంకేత్ శర్మ దంపతులు,శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయ కమిటీ బృందం సభ్యులు కుమ్మరి నర్సింలు ,అలుమల రాజాం, మోతుకు రమేష్, మాజీ సర్పంచులు మైసరాజ్,కొట్టె రాధ మాలహరి,కొట్టె ఆంజనేయులు, పాలక వర్గం పొన్నాల యాదగిరి,శెట్టి రాజు,ఎస్ ఎన్ చారి,కొట్టె రమేష్, కొట్టె సతీష్,కమ్మరి నవీన్,బూర శ్రీధర్, సంగెపు స్వామి,సంగెపు బాలయ్య,కరుణాకర్ గౌడ్, రాగుల కిరణ్,శెట్టి రాజు,దుబాయ్ రాజు,సందుల భాను,చౌకి వెంకటేష్,రామకృష్ణ ప్రభు,జగదీష్,కొట్టె అనిల్, మోతుకు వెంకట్,పొన్నాల అంజయ్య పొన్నాల స్వామి,పొన్నాల శ్రీనివాస్,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు ఎంపికైన నిర్మల్

- ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితోనే సాధ్యం : కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్‌లో వెల్లడించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌలిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్‌స్పిరేషన్‌గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి దిశగా మాగి గ్రామం

- ప్రతి వాడలో చీపుర్లతో శుభ్రత కార్యక్రమం
- సర్పంచ్ గుర్రపు సుమిత్ర




**నిజాంసాగర్ మార్చి 9 (వుదయం ప్రతినిధి):**

నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో అభివృద్ధి మరియు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వాడలో ప్రజలతో కలిసి చీపుర్లతో చెత్తను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు సుమిత్ర మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో చీపుర్లతో చెత్తను తొలగించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేంగారం కవిత పండరి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గుర్రపు వెంకటేశం, చికోటి నారాయణ,రాజ్యం గంగారం, మామిళ్ళ సాయిలు, కాశవ్వ, బాలయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి, గ్రామ పరిపాలన అధికారి సాయిబాబా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు సిబ్బంది పోచయ్య, లచ్చయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షునికి ఘన సన్మానం



**నిజాంసాగర్, మార్చి 09 (వుదయం ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్‌ను స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం వాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. నిజాంసాగర్ మండలంలోని మంగళూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ అధ్యక్షులు కలిసి కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. మల్లిఖార్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. పార్టీ అభివృద్ధి కొరకువృషిచేసిన వారికి పార్టీలో సముచితస్థానం ఉంటుందన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు, మహిళలకు అథ్లెటిక్స్ పోటీలు

- క్రీడల్లో మహిళలు ముందుకు రావాలని సూచన
- జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి



**వుదయం - సిద్దిపేట ప్రతినిధి (మార్చి 08 ):**

మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ క్రీడల్లో బాలికలు, మహిళలు ముందుకు రావాలని ప్రేరణ కలిగించేలా విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని (అస్మిత), మేరా యువ భారత్ - మై భారత్ మరియు జిల్లా యువజన క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలికలు మరియు మహిళల కోసం అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలు స్థానిక గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల విభాగాల్లో పోటీలు నిర్వహించగా అండర్13, అండర్18 మరియు 18 సంవత్సరాల పైబడిన వయస్సు గల బాలికలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల అనంతరం ప్రతిభ కనబర్చిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు.

విజేతలుగా

అండర్13 - 400 మీటర్లు
ఎస్. శ్రావణి - మొదటి స్థానం
ఎం. వార్షిని - రెండో స్థానం
ఎల్. శ్వేతా - మూడో స్థానం

అండర్18 - 400 మీటర్లు
బి. హావిక - మొదటి స్థానం
బి. తేజస్విని - రెండో స్థానం
జె. లాహిత - మూడో స్థానం

అండర్13 - 200 మీటర్లు
పి. గీతికా - మొదటి స్థానం
డి. హావిక - రెండో స్థానం
సిహెచ్. రాధిక - మూడో స్థానం

అండర్18 - 200 మీటర్లు
డి. ఋత్విక - మొదటి స్థానం
బి. హారిక - రెండో స్థానం
కె. సింధు - మూడో స్థానం

18 సంవత్సరాల పైబడిన వారు 400 మీటర్లు
ఏ. శ్రీదేవి - మొదటి స్థానం
బి. కావ్య - రెండో స్థానం
బి. అఖిల - మూడో స్థానం

ఈ కార్యక్రమం మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ క్రీడల్లో బాలికలు, మహిళలు ముందుకు రావాలని ప్రేరణ కలిగించేలా విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథిగా స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట నర్సయ్య, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, అథ్లెటిక్స్ సెక్రటరీ వెంకటస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాషాయసంద్రాన్ని తలపించేలా మహా శోభాయాత్ర



- పదేళ్ళ శ్రీరామనవమి యాత్రకు భారీ ఏర్పాట్లు..

**పెద్దపల్లి మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**

కాషాయసంద్రాన్ని తలపించేలా శ్రీరామనవమి మహా శోభాయాత్ర చేపట్టనున్నట్లు హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ తెలిపారు. ఈనెల 27న చేపట్టబోయే శోభాయాత్ర పోస్టర్లను సోమవారం ప్రముఖులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం సాయి మాట్లాడుతూ, హిందూవాహిని ఆద్వర్యంలో చేపడుతున్న శోభాయాత్ర పదేళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పదివేల మంది హిందువులతో మహా శోభాయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీలింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణమహారాజ్, హిందూశివంగి, ప్రముఖ నటి కరాటే కళ్యాణి హాజరవుతారని తెలిపారు. ఈనెల 27 శుక్రవారం సాయంత్రం 4గంటలకు కంచరబావి హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని, అన్ని వర్గాలకు చెందిన హిందువులు పెద్దఎత్తున మహాశోభాయాత్రలో పాల్గొని శక్తి ప్రదర్శన చేయాలని సాయి పిలుపునిచ్చారు. పట్టణ ప్రముఖులు బాల కిషన్ జకోటియ, బండారి సురేష్, మంచాల వరప్రసాద్, పోలు శ్రీనివాస్, మంద భాస్కర్ యాదవ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, సొన్నాయిటంకం సురేష్, బిజెపి నాయకులు పల్లె సదానందం, పోల్సాని సంపత్, పాంపాటి శ్రీకాంత్ , దేవీ శంకర్, హిందూవాహిని పట్టణ అధ్యక్షులు పూసల శ్యాంసుందర్, పసులేటి వెంకటసాయి, కల్లెపల్లి క్రాంతి, గుడికందుల పవన్, ఉప్పల రోహిత్, శేఖర్, పడాల మంజునాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి



- దుబ్బాక పట్టణ అభివృద్దే లక్ష్యం
- కమిషనర్ కే.రమేష్ కుమార్

**దుబ్బాక, వుదయం (మార్చి 09)**

దుబ్బాక పురపాలికలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం తో పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించి, పురపాలిక అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు పురపాలిక కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం దుబ్బాక పురపాలిక సంఘం ఆధ్వర్యంలో పురపాలిక కార్యాలయం నుంచి బస్టాండ్, గాంధీ రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, శాస్త్రి విగ్రహం మీదుగా అంగడి బజార్ వరకు వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో 5కే రన్ పోటీని నిర్వహించి, అంగడి బజార్లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ పురపాలికలో చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులతో పాటు సమస్యల పరిష్కారానికి , మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు పాలకవర్గం సభ్యులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలకు తడి, పొడి, హానికర చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణపై రానున్న రోజుల్లో ప్రతి వార్డులో ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నూతన పాలకవర్గం సహాయంతో పురపాలికను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు దేవుని రాజు, చాందిమియా, తునికి సురేష్, మెరుపుల సాయి కుమార్ గౌడ్, గంభీర్ పూర్ కనకరాజు, వనం రమేష్, నాయకులు అనంతుల శ్రీనివాస్, బండి రాజు, కోటగళ్ల రాజేష్, పుర సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఐ.టి.ఐ.లో 8 షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభం




**పెద్దపల్లి మార్చి 09 (వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వ ఐ. టి. ఐ. పెద్దపల్లి, జిల్లా నం దున తేది. 09.03 .2026 సోమవారం రోజున " ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక " 99 రోజుల ప్రణాళిక లో భాగంగా గౌరవ పెద్దపల్లి ఏం ఎల్ ఏ శ్రీ . చింతకుంట విజయ రమణ రావు గారి చేతుల మీదుగా 6 షార్ట్ టర్మ్ కోర్సు లు , ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా రెండు షార్ట్ టర్మ్ కోర్సు ల ప్రారంబోత్సవ కార్యక్రమం మరియు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేలా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ ఐ. టి. ఐ. పెద్దపల్లి ప్రిన్సిపల్ కన్వీనర్ శ్రీ, బుసిరెడ్డి వెంకట రెడ్డి గారు తేలపినారు . ఈ యొక్క షార్ట్ టర్మ్ కోర్సు ల ద్వారా త్వరగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ గౌరవ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ గారు , ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ దాన కిశోర్ గారు మరియు డైరెక్టర్ శ్రీమతి కాంతి వెస్లె గారు తెలిపారని పెద్దపల్లి ప్రిన్సిపల్ గారు తెలియజేశారు . ఇట్టి కార్యక్రమం లో బాగంగా గౌరవ ఏం ఎల్ ఏ శ్రీ . చింతకుంట విజయ రమణ రావు గారు మాట్లాడుతూ ఈ యొక్క షార్ట్ టర్మ్ కోర్సు లను విద్యార్థులందరు వినియోగించుకోవాలని త్వరగా ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు . అలాగే ఐ. టి. ఐ. కి సంబంధించి విద్యార్థులకు కాలసిన రా మెటీరీయల్ , ఇంటర్నల్ రోడ్డు , కాంపౌండ్ వాల్ పెంపు నకు నిధులు సమకూరు స్తానని తెలిపారు . ఈ కార్యక్రమానికి 450 మంది విద్యార్థి విద్యార్థినులు హాజరు అయినారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ నుగిళ్ళ మల్లయ్య గారు, వార్డ్ కౌన్సిలర్ లు శ్రీ, కమల్ గారు, శ్రీ. సుధాకర్ గారు , శ్రీ హన్మంతు గారు తదితరులు , ఐ. టి. ఐ సిబ్బంది శ్రీ N.మల్లికార్జున స్వామి , గైనీ శ్రీనివాస్ , మహేందర్ , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .


# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన

- ప్రగతి ప్రాణాలికలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని గౌరవ రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు పిలుపునిచ్చారు
- 5 కె రన్ నిర్వహించినటువంటి పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నా.... గౌరవ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గారు.............
- తెలంగాణ రాష్ట్రం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు అద్భుతమైన అద్భుతమైన పరిపాలన నడిపిస్తున్నారు.............




**పెద్దపల్లి మార్చి 09 (వుదయం ప్రతినిధి) :**

. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన 5కే రన్ లో పాల్గొన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని పట్టణ ప్రజలతో మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్య తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని... ప్రజలు ఇంటి తోపాటు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎవరో వస్తారని ఎదురు చూడకుండా కాలనీలో సమస్యలను మనమే పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని యువత జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాజ్ ఠాగూర్ గారు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శుభ్రత ప్రమాణాలను పాటిస్తూ రాష్ట్రాన్ని దేశానికి రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ మేయర్ శ్రీ మహంకాళి స్వామి గారు డిప్యూటీ మేయర్ గౌరవపాతపల్లి ఎల్లయ్య గారు మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు మహిళలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**జిన్నారం మార్చి 9(వుదయం ప్రతినిధి)**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివానగర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను సోమవారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవానికి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న చల్లని దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ నాయకులు రాజు ప్రభాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# నాల్గవ రోజుకు చేరిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'




కామారెడ్డి, మార్చి 9 (వుదయం):-తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో చేపట్టిన 10 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సోమవారం నాల్గవ రోజుకు చేరుకుంది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కళాశాల ఆవరణలో విస్తృతస్థాయిలో పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా క్లాస్ రూమ్ ఫర్నిచర్ మరమ్మతులు, శానిటరీ విభాగంలో నిర్వహణ పనులు చేపట్టినట్లు వివరించారు. కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కళాశాలలోని అన్ని విభాగాల అధ్యాపకులు , సిబ్బంది తమ తమ విభాగాల్లో ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు. తరగతి గదులలో పాడైపోయిన ఫర్నిచర్ మరమ్మతులు పూర్తి చేశారు. శానిటరీ వ్యవస్థను పునరుద్ధరించి, క్లాస్ రూమ్స్, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి. విశ్వప్రసాద్, అంకం జయప్రకాష్, డాక్టర్ ఏ. సుధాకర్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఎన్. రాములు, చంద్రశేఖర్ గౌడ్, శ్రీవల్లి, డాక్టర్ శారద, వివిధ విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది జగన్మోహన్, ఉమారాణి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ప్రజావాణికి 97 దరఖాస్తులు




కామారెడ్డి, మార్చి 9 (వుదయం):-జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు.ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల మార్చి 9 (వుదయం ప్రతినిధి): సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ ఏర్పాట్ల పై అధికారులు మరియు ముస్లిం పెద్దలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంగా శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ముస్లిం సోదరుల రంజాన్ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.రంజాన్ పండుగ సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు.

## అవగాహన సదస్సులను జయప్రదం చేయాలి - ఎస్సై ముత్యం రాజేందర్

రాయపర్తి వుదయం ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ రూపకల్పన లో భాగంగా పోలీస్ శాఖ అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలినీ స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతకు గంజాయి, మద్యపానం, ధూమపానం, జూదం వంటి దుర్ వ్యసనాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే అనర్థాలపై సదస్సుల్లో మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, ఏవో వీరభద్రం, ఎంఈఓ శ్రీనివాస్, మండల డాక్టర్ అరుణ్ చంద్ర, అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు ఉ నార్కోటిక్ లీగల్ బృందం ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తారు.రేపు ఉదయం 8 గంటలకు రాయపర్తి 10 గంటలకు మైలారం 11:30 కు కొండూరు మధ్యాహ్నం మూడు గంటలకు కొత్తూరులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం.ఈ సమావేశాలకు మండలంలోని ప్రజలందరూ, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము. ముత్యం రాజేందర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ -రాయపర్తి

# మడిపెద్ది రామచంద్రు ఆశయాలను కొనసాగిస్తాం

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు.





బయ్యారం,వుదయం ప్రతినిధి,మార్చి 9.బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మడిపెద్ది రామచంద్రు సంతాప సభ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ సభ్యులు మెంగు భగవాన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.కామ్రేడ్ రామచంద్రుకు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి పార్టీ మండల కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సభను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పార్టీ జిల్లా నాయకులు, హలవతు లింగ్యా మాట్లాడుతు మడి పెద్ది రామచంద్రు చిన్నతనం నుండి పేద రైతుగా హమాలి కార్మికుడిగా జీవిస్తూ 1990 సంవత్సరంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో చేరి ఈ ప్రాంతంలో భూస్వాముల దౌర్జన్యానికి అణిచివేతలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహిస్తున్న భూమిలేని అన్ని వర్గాల ప్రజలకు భూమిని సాధించిపెట్టే పోరాటంలో వ్యవసాయ కూలీల రేట్ల పెంపుదల కోసం తునికాకు రేటు పెంపుదల కోసం అనేక రైతాంగ పోరాటాల్లో కామ్రేడ్ రామచంద్రు క్రియాశీలక పాత్రను పోషించారని వారు అన్నారు. రామచంద్రు ఏ లక్ష్యం సాధన కోసం పోరాడారో ఆ మార్గంలో ముందుకు సాగాలని,నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో నెల్లుట్ల ప్రసాద్,రామచంద్రుల మురళి,గుగ్లోతు హనుమ,ఎస్.కె మహమ్మద్,మడి పెద్ది లింగమూర్తి,నరాల వెంకన్న,రంగయ్య,కొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన.



బయ్యారం,వుదయం ప్రతినిధి,మార్చి 9.బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఐటీడీఏ ద్వారా బానోత్ జ్యోతి మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పావని,ఉప సర్పంచ్ చుంచు మమత సాయికిరణ్, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,గుగులోత్ బద్రు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకుపల్లి రవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ రవి నాయక్, గుగులోత్ మహేష్ నాయక్,గుగులోత్ వెంకటేష్ నాయక్,గుగులోత్ సురేష్ నాయక్,సపవత్ రాందాస్ నాయక్, బోడ శ్రీను,నునావత్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ మండలంలో వే బ్రిడ్జిలు పెట్రోల్ బంకుల తనిఖీలు




జయశంకర్ భూపాలపల్లి మార్చి 09(వుదయం జిల్లా ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలలో ఏర్పాటు చేసిన వే బ్రిడ్జిలను జిల్లా తూనికలు?కొలతల అధికారి శ్రీలత సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వే బ్రిడ్జిల పనితీరును పరిశీలించి, సంబంధిత అనుమతి పత్రాలను తనిఖీ చేసిన అనంతరం ముద్రలు వేసి ధృవీకరణ సర్టిఫికెట్‌లు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.అలాగే మహాదేవపూర్ మండలంలోని పలు పెట్రోల్ బంకులను కూడా తనిఖీ చేసి, ఇంధన పంపుల కొలతలు సరిగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంపను జెసిబి సహాయంతో శుభ్రం

### ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమం నాల్గవ రోజు కార్యక్రమాలు.

### గ్రామ సర్పంచ్ దాసరి రమేష్.



ఖానాపురం, మార్చి 9 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రైతు వేదిక కార్యాలయం వరకు ఇరువైపుల ఉన్న ముళ్ళ కంపను జెసిబి సహాయంతో శుభ్రం చేహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దాసర రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రజాపాల ప్రగతి కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నాల్గవ రోజు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి, పంచాయతీ పాలకవర్గంతో కలిసి సర్పంచ్ రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం లేకుండా శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, గుల్లపల్లి విజయ్, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఎన్.కె ఆరిఫా, తోటకూరి సంధ్య, గుల్లపల్లి మంజుల, సీనియర్ అసిస్టెంట్ పేర్ల రాములు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ డిమాండ్.



ఖానాపురం, మార్చి 9 (వుదయం ప్రతినిధి):తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్యాడర్ ప్రకారం రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలు దాటినా కూడా నేటి వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదని తక్షణమే ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్యాడర్ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చామ రవి పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు మండల లెవెల్ లో తలపెట్టిన ఎమ్మార్సీ సమగ్ర శిక్ష ఉద్యోగులు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తక్షణమే ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్యాడర్ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ రాజేందర్, పిఓ శశిధర్, సిఆర్ పిలు తండా రమేష్, జరిపోతుల భాస్కర్, అటెండ్ డర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం

### పదవ తరగతి పరీక్షల నిర్వహణపై హౌసింగ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



మహబూబాబాద్ జిల్లా మార్చి 9వుదయం జిల్లా ప్రతినిధిసోమవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలలో ఇప్పటికే మంజూరు అయినా (10181) వివిధ దశలలో నిర్మాణం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు, ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు మంజూరు చేసి వివిధ దశలలో ఉన్నందున లబ్ధిదారులను చైతన్యపరచి వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని సూచించారు, 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా లక్ష్యం 3682 కాగా, మార్చి మాసం చివరి వరకు 2వేల గృహాలు, మే మాసం చివరి వరకు 1682 గృహాల ప్రవేశ ఏర్పాట్లు చేయాలని పండగ వాతావరణం లో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు,ఇప్పటికే బెస్మెంట్, స్లాబ్, వివిధ దశలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండ్లకు బిల్లులు మంజూరు చేయాలని ఆదేశించారు. అర్హులై,నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక రుణ సహాయం అందించి ఇంటి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఈ మార్చి నెలలో సూచించిన లక్ష్యం మేరకు గృహప్రవేశాలు చేయించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఈనెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, వివిధ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థుల విద్యాసామర్థ్యాలను సబ్జెక్టుల వారిగా మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, హిందీ, లలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,పిల్లల హాజరు వివరాలు ఫేషియల్ రికగ్నేషన్ హాజరు నమోదు చేయాలని, ముందస్తు అనుమతితో సెలవు, ఓడిలపై వెళ్లాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సబ్జెక్టుల వారిగా ప్రధాన కార్యాలయంలో కోఆర్డినేటర్లు నియమించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్మనాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏసీజీ శ్రీరాములు, సుధాకర్ పూర్ణచందర్, సంతోష్, వివిధ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వీధిలైట్లను సరి చేయిస్తున్న ఉపసర్పంచ్ రాజు.



ఖానాపురం, మార్చి 9 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని వెలుగని వీధిలైట్ల వద్ద నూతన వీధిలైట్లును సిబ్బందిచే వీధిలైట్లు వేయిస్తున్నట్లు గ్రామ ఉప సర్పంచ్ ఉప్పు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చలికంటి మల్లికార్జున్, మాజీ వార్డు సభ్యుడు కందుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామర శివాలయంలో చోరీ.

### సుమారు 60 వేల వెండి ఆభరణాలు అపహరించిన దుండగులు.



దామెర మార్చి 9 (వుదయం ప్రతినిధి): ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు దామెర గ్రామ పరిధిలోని శివాలయం తాళం పగలగొట్టి శివాలయంలో ఉన్న సుమారు 60 వేల విలువ గల వెండి శఠగోపురం మరియు పళ్లెం ను దొంగిలించుక పోయినారు. అట్టి విషయం సోమవారం రోజున ఉదయం ఎప్పటి లాగానే శివాలయం పూజారి గుమ్మడవెల్లి సుబ్బరాయ శాస్త్రి స్వామివారి సేవ పూజా కార్యక్రమాల నేపథ్యంలో ఆలయ ప్రాంగణం లో దొంగతనం జరిగిందనే ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడి భవన ప్రారంభోత్సవం...

**ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**




కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ 12 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణం సోమవారం ప్రారంబోత్సవ వేడుకలను నిర్వహించగా ఇట్టి ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి భవన ప్రారంభోత్సవం చేపట్టారు పాఠశాల మరమ్మతుల కోసం మూడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది ఉన్న విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించగా అట్టి నిధుల ద్వారా చేపట్టిన భవనాన్ని సోమవారం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగా ధర్మారం గ్రామంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి తన దృష్టికి తీసుకు రాగా ఇట్టి విషయాన్ని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తూనే పేద మధ్య తరగతి ప్రజల ఆకాంక్ష నెరవేర్చే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ స్థానిక ఉప సర్పంచ్ గణేష్ మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుష్పలత నర్సయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ వివిధ గ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైసింగ్ హై స్కూల్ ర్యాంకుల సునామి...




కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రతల పంప్ లో గల రైసింగ్ హై స్కూల్ విద్యార్థులు ఏకలవ్య ఒలంపియాడ్ ఐఐటి నెట్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీల్లో 8వ తరగతికి చెందిన జయేంద్ర రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించారు ఒలంపియార్డులో టాకియా సిమ్రాన్ కు మూడవ తరగతిలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించింది వీరిని హైదరాబాద్ రామకృష్ణ మఠంలో జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా మెమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కూడెల రాజేంద్రప్రసాద్ అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుడేలా లిఖిత మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలని ర్యాంకర్లను అభినందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిప్ప మోహన్ షహనాజ్ బేగం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి...

**పలు సమస్యలపై వినతులు స్వీకరన....**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 56**



జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అధికారులను అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 9 3 2026 సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి నర్సింహా రావు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వసంత నవరాత్రి ఉత్సవములు కరపత్రవిష్కరణ...

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సీతారామాలయంలో వసంత నవరాత్రోత్సవాల శత సుదర్శన సహిత కుంభాభిషేక మహోత్సవ కరపత్రాన్ని సోమవారం కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతా గంగాధర్ తో పాటు ఆలయ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ధూమపానానికి తప్పదు భారీ మూల్యం...

**నిబంధనలున్నా బేఖాతర్... అందరికీ సమస్యే...**



జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎలాంటి వ్యసనాలు లేవు ఆరోగ్య పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకునేవారు కానీ కొంత కాలంగా వారు ఊపిరి తిత్తుల క్యాన్సర్ తో భాద పడుతున్నారు అందుకు కారణం సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ (ధూమపానం చేయకున్నా పక్కన ఉండి గాలి పీల్చడం) కారణమని వైద్యులు అభిప్రాయపడుతున్నారని వారి కుటుంబీకులు చెపుతున్నారు ఇలా అన్ని ఆరోగ్య నియమాలు పాటిస్తు ధూమపానం చేయనప్పటికీ కొందరు గుండె జబ్బులు ఊపిరి తిత్తుల క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బుల బారిన పడుతున్నారు అందరికీ సమస్యే×... ×వైద్య నిపుణుల అభిప్రాయాలు×... సిగరెట్ పొగలో 7 వేల కంటే ఎక్కువ రసాయానాలు ఉంటాయి డీజిల్ కార్ల పొగ కంటే 10రేట్లు ఎక్కువ కాలుష్యంను విడుదల చేస్తోంది పొగాకు లో ఉన్న విషపదార్థాలను గర్భిణీ పీల్చితే కడుపులో ఉన్న బిడ్డకు ఆణువంశీక మార్పులు వస్తాయి అంటే నెలలు నిండక ముందే పుట్టడం శారీరక లోపాలతో జన్మించడం హృదయ నాలం జీర్ణాషయం నాడీ వ్యవస్థ లపై ప్రభావం కనిపిస్తుంది ఇక వృద్ధులు చిన్నారులు పొగ పీల్చితే వారిలో రోగ నియంత్రణ శక్తి తక్కువగా ఉండడంతో గుండెకు ముప్పు తో పాటు ఊపిరితిత్తులు పాడవుతాయి జిమ్ లలో వ్యాయామం మైదానాల్లో నడుక చేస్తున్న సందర్భాల్లో కార్మికులు పని చేసే పారిశ్రామిక ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఈ పొగను ఎక్కువగా పీల్చుకుంటే అనారోగ్యానికి గురికాక తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు×నిబంధనలున్నా బేఖాతర్×... ×హరి అశోక్ కుమార్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు జగిత్యాల×...పొగ తాగే వారితో పాటు ఆ గాలిని పీల్చిన వారికి ఆ ప్రభావం ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది దీన్ని సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ అంటారని వైద్య నిపుణుల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకున్న ప్రభుత్వాలు 2008 లోనే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేదిస్తూ చట్టాన్ని తీసుకొచ్చాయి కానీ ఈ నిషేధం ఎక్కడా అమలు కావడం లేదు జిల్లాలో బస్ స్టాండుల్లో వాకింగ్ మైదానాల్లో సినిమాహాల్ల వద్ద టీ హోటళ్ళలో మార్కెట్లలో రైల్వే స్టేషన్ లో తదితర బహిరంగ ప్రదేశాల్లో బహిరంగంగానే ధూమపానం చేస్తున్నారు ఇదేమని ఎవరైనా అంటే వారి పైనే దౌర్జన్యం చేస్తున్నారు అలాంటి వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ప్రజలను అనారోగ్య ముప్పు నుంచి తప్పించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుతోంది

# మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ...

**స్థానిక నాయకులతో కలిసి టెంకాయ కొట్టి పనుల ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు**




కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రం తోపాటు వెంకట్రావుపేట వాల్గొండ పాతధార్మాజు పల్లి మొగిలిపేట గ్రామాల్లో నూతన మహిళా సమైక్య భవన నిర్మాణం కొరకు సోమవారం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ మహిళా సంఘాల ద్వారా మహిళలకు రుణాలను అందజేస్తూ మహిళలను అన్ని విధాల ప్రోత్సహిస్తుందని కావున మహిళలు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుష్పలత నర్సయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ నిర్మాణ పనులను నిలిపివేయండి..

**రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన గీతా కార్మికులు...**



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి మాదాపూర్ గ్రామాల మధ్య చిన్న మెట్పల్లి గ్రామ గీత కార్మికులు ఆందోళన చేపట్టారు గ్రామ శివారులో ఉన్న ఈతవనం సమీపంలో రైస్ మిల్ నిర్మాణం చేపట్టడం వల్ల అందులో నుండి వచ్చే దుమ్ముతో ఈత చెట్లు నాశనం అవుతాయని దానివల్ల కళ్ళు సరిగా రాకపోవడంతో వృత్తికి నష్టం వాటిల్లుతుందని గీతా కార్మికులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు గత కొన్ని రోజులుగా రైస్ మిల్ పనులు నిలిపివేయాలని అధికారులను ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించుకున్నప్పటికీ నిర్మాణం ఇంకా కొనసాగుతుందని వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని వృత్తి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని ఇప్పుడు చెట్లు లేకపోతే తమకు వృత్తి లేకపోవడం వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు వెంటనే అధికారులు స్పందించి నిర్మాణంలో ఉన్న రైసు మిల్లు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ డిమాండ్ చేశారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం..

**ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 85 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గూడు లేని వారికి గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని కోరారు గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అర్హులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి...

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పణ...**



జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) పిల్లల నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా డివిజన్ల ప్రతినిధులకు జిల్లా లోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబెర్స్ గా నియమించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు ధర్మపురిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి సమస్యలను విన్నవించారు జగిత్యాల మెట్ పల్లి కోరుట్ల ధర్మపురి రాయికల్ మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు కోఅప్షన్ సభ్యులుగా నియమించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి దరూర్ క్యాంపు లో 5 గుంటల ప్రభుత్వ స్థలం నిర్మాణంకు నిధులు కేటాయించాలని కొంత కాలంగా అపి వేసిన సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులు మళ్ళీ జారీ చేయించాలని అ వినతి పత్రం లో కోరారు మంత్రి సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయల తో వృద్ధాశ్రమం డే కేర్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండి యాకూబ్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్ జిల్లా డివిజన్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో మొక్కజొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరుగుతుందని మొక్కజొన్న పంట కోత దశకు వచ్చిందని రైతులకు ఇబ్బంది లేకుండా దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని కోరగా సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

# మున్సిపల్ ఆధ్వర్యంలో 2కే రన్...

**2కే రన్ లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత**

**2 కే రన్ లో భాగస్వాములైన కౌన్సిలర్లు ప్రజలు యువకులు**



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం కోరుట్ల పట్టణంలో 2 కే రన్ నిర్వహించగా 2కే రన్ లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత కౌన్సిలర్లు ప్రజలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఇట్టి 2 కే రన్ స్థానిక ఉష్ణ మందిరం వద్ద ప్రారంభమై నంది చౌక్ వద్ద ముగియగా ఈ పరుగులో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత కమిషనర్ రవీందర్ పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ యువతీ యువకులు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శ్రమదానం నిర్వహించాలని కౌన్సిలర్లు అందరూ తమ వార్డులో పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం అన్నారు ప్రజలు తమ ఇళ్ల వద్ద వెలువడే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని మార్కెట్ కు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు బట్ట సంచులను వెంట తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలువురు కౌన్సిలర్లు పురపాలక సంఘ సిబ్బంది పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు

